





















































చిల్లంగి నెపంతో...

విజయనగరం క్రైమ్: చిల్లంగి నెపంతో తలపై బొరుగుతో దాడి చేసిన సంఘటన కోరుకొండ గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి రూరల్ పోలీసులు మంగళవారం అందించిన వివరాలిలా ఉన్నాయి. కోరుకొండ గ్రామంలో 62 ఏళ్ల సిరిపురపు సత్యం ఊర్లో చిల్లంగి పెడతాడని చెప్పి పుకార్లు ఉన్నాయి. అదే ఊరిలో సిరిపురపు మురళి ఆవు వీడివల్లే చనిపోయిందని సోమవారం సాయంత్రం కల్లం దగ్గర తగాదా పెట్టుకుని తన వద్దనున్న బొరుగుతో తలపై బలంగా కొట్టేశాడు. తీవ్రంగా గాయపడిన సత్యంను కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ వి.అశోక్‌కుమార్ తెలిపారు.

శకుంతల సేవలు ఎనలేనివి

విజయనగరం టౌన్: బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థలో సుదీర్ఘకాలంగా పని చేసి పదవీవిరమణ చెందిన మహంతి శకుంతల సేవలు ఎనలేనివని డిప్యూటీ జనరల్ మేనేజర్ దాలినాయుడు పేర్కొన్నారు. స్థానిక కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన పదవీ విరమణ ఆత్మీయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేసి, పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు. శేషజీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

- టైలరింగ్ వర్క్ షాప్ ఫ్రాంచేంజ్‌గా ఇన్వెస్ట్‌మెంట్ చేసేవారు కావలెను. నెలనెల పనికి తగ్గ ఆదాయం కల్గును. ఫోన్ : 90007 92363, 70936 32399 [V- 823984]
- మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిగ్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179 [DA-6124]

WANTED

- విజయనగరం లోకల్ SAI GOLDEN VENTURES వారి నూతన హౌసింగ్ ప్రాజెక్ట్‌కు మార్కెటింగ్ చేయుటకు యువతీ/ యువకులు టెలికాలర్5, మార్కెటింగ్ స్టాఫ్10, అకౌంటెంట్1, టీం లీడర్ ఉన్నవారికి మంచి ప్రాధాన్యత కలదు.మంచి జీతం భోజనం,కమిషన్ అనుభవం లేనివారికి ట్రైనింగ్ ఇవ్వబడును. cell 7569325969, 9494438532 [S-1244377]
- కష్టలైన్లీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 15 వేలు - 40 వేలు, ఫ్రీ రూం+భోజనం. HYD. 9847197693 [HA-99434]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



























క్రమశిక్షణ, అంకితభావమే ఉద్యోగులకు స్ఫూర్తి

విజయనగరం క్రైమ్: సుదీర్ఘకాలం పోలీసు శాఖలో బాధ్యతాయుతంగా అంకితభావంతో పనిచేసి పదవీ విరమణ చెందిన వారంతా తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ చెందిన డీటీసీ ఎస్‌ఐ జి.త్రినాథరావు, ఆర్ ఎస్‌ఐ బి.సన్యాసిరాజు, హెచ్‌సి ఎం.గణేష్, హోంగార్డ్ కె.రామారావులను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలో ప్రతీరోజూ ఒక కొత్త రకమైన సవాల్ ఎదురవుతూనే ఉంటుందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, వారికి ఏ అవసరమైన సహాయాన్ని అందించేందుకైనా కృషి చేస్తామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యూనివర్స్, ఎస్‌బీ సీఐలు ఎవి.లీలారావు, ఆర్‌విఆర్‌కె.చౌదరి, ఆర్‌ఐలు గోపాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విజయనగరం రూరల్: మండల వ్యాప్తంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ కూర్మనాథరావు అన్నారు. మండలంలోని కొండకరకాం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉంటే రైతులు రాతపూర్వకంగా అందజేయాలన్నారు. స్థానిక రైతులు భూ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. ఆర్‌ఐ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

108 ఉద్యోగికి ఆర్థిక సాయం

విజయనగరం ఫోర్ట్: ఎల్.కోట ప్రమాదంలో ప్రమాదానికి గురై రెండు నెలలుగా ఉద్యోగానికి దూరమై ఇబ్బంది పడుతున్న వేపాడ పైలెట్ అనిల్‌కు తోటి ఉద్యోగులు తమ వంతు ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. మొత్తం రూ.27,900 అందజేశారు. కార్యక్రమంలో 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వేమలి అప్పలనాయుడు, డీఈసీ కమిటీ సభ్యులు సుబ్బరాజు, రమణనాయుడు, అప్పలరాజు, సుధాకర్, ఆనంద్, విజయకుమార్ పాల్గొన్నారు.

గాయపడిన కానిస్టేబుల్‌కు మెరుగైన వైద్యం

విజయనగరం క్రైమ్: గంట్యాడ మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావును ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం పరామర్శించారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి, అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బొడ్డవర చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించేందుకు వెళ్తుండగా అతివేగంతో వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో, ఆటో పల్టీలు కొట్టి, కానిస్టేబుల్ శ్రీనివాసరావును ఢీకొందన్నారు. సమాచారం అందుకున్న వెంటనే రూరల్ సీఐ బి.లక్ష్మణరావు, గంట్యాడ ఎస్‌ఐ సాయికృష్ణ, సిబ్బంది శ్రీనివాసరావును జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారన్నారు. మెరుగైన చికిత్స అందించేలా చూడాలని వైద్యులను కోరామన్నారు. ఎస్పీ వెంట ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఆర్‌ఐలు ఎస్.గోపాలనాయుడు, శ్రీనివాసరావులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విజయనగరం క్రైమ్: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి రూరల్ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. గరివిడి మండలం శివారం గ్రామానికి చెందిన దేవాదుల గుర్రమ్మ (33) వాచ్‌మెన్‌గా కోరుకొండలో కొత్త అపార్ట్ ఉద్యోగం చేస్తూ, అక్కడే కుమార్తె, భర్తతో కలిసి జీవిస్తుంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మనస్తాపం చెంది ఈ నెల 25న పురుగుల మందు సేవించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ వి.అశోక్‌కుమార్ తెలిపారు.







రెవెన్యూ సదస్సు

పూసపాటిరేగ: రెవెన్యూ సదస్సుల్లో భూవివాదాలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ తాడ్డి గోవింద అన్నారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నుంచి అర్జీలు స్వీకరించారు.









